# నిధులు విడుదల కోసం విజ్ఞప్తి

**తేది:31.07.2017**

ద్రావిడ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ గారు జూలై 26వ తేదీన తమిళనాడు ముఖ్యమంత్రి తిరుప్పాడి కె.పళనిస్వామి గారిని కలిసి దుశ్శాలువాలతో సన్మానించడం జరిగింది. ద్రావిడ విశ్వవిద్యాలయంలో చదువుతున్న తమిళ విద్యార్థులకు సంబంధించి రూ.14 లక్షల స్కాలర్‌షిప్ నిధులను ఇచ్చారు. అదేవిధంగా ద్రావిడ విశ్వవిద్యాలయంలో తమిళ శాఖలో తమిళనాడు ప్రభుత్వం ఇచ్చే ఇద్దరు అధ్యాపకుల నియామకానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న రూ.1.11 కోట్లు నిధులను విడుదల చేయవలసిందిగా వినతిపత్రం సమర్పించి కోరడం జరిగింది. దీనికి ముఖ్యమంత్రి తిరుప్పాడి కె.పళనిస్వామి గారు సానుకూలంగా స్పందించి వెంటనే తదుపరి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ద్రావిడ విశ్వవిద్యాలయ తమిళ విభాగాధిపతి ఆచార్య వివేకానందగోపాల్ పాల్గొన్నారు.

## Plea for release of Funds

The Hon'ble Vice-Chancellor submitted a letter to the Hon'ble Thiru Edappadi K. Palaniswami, Hon'ble Chief Minister, Tamilnadu on 26th July, 2017 in his office, Chennai, requesting for sanction of pending grants from the Government of Tamilnadu to Dravidian University. The Hon'ble Chief Minister responded positively to the plea.



Vice-Chancellor felicitating Thiru Edappadi K. Palaniswami, Hon'ble Chief Minister, Tamil Nadu on 26th July, 2017 in his office, Chennai.